

# టీచర్ రిక్రూట్‌మెంట్ తుది ఫలితాలు ప్రకటించాలి

**ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి**

**నిరుద్యోగుల జేఏసీ సమావేశంలో ఆర్.కృష్ణయ్య**

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా 8786 టిచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి 18 నెలలు గడిచిన ఇంతవరకు తుది ఫలితాలు ప్రకటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్నారు. వెంటనే ఫలితాలు ప్రకటించాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్నిడిమాండ్ చేసారు. శుక్రవారం బీసీ భవన్‌లో నిరుద్యోగుల జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 4 నెలలలో రికట్ మెంట్ ప్రక్రియ పూర్తి చేయవలిసిన సర్వీస్ కమీషన్ వారు 18 నెలలు గడిస్తే కూడా పూర్తి చేయడం లేదు. దీని మూలంగా ఒకవైపు ఉద్యోగాలు రాక నిరుద్యోగులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. ఇంకొకవైపు పాటశాలల్లో టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. 6 నెలల క్రితం సుప్రీంకోర్టు ఒక తీర్పు చెబుతూ పాటశాలలు టీచర్లు లేక విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని, విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని, నెల రోజులలోగా భర్తీ చేయాలనీ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు తీర్పును కూడా సర్వీస్ కమీషన్ ఖాతరు చేయడంలేదని విమర్శించారు. సర్వీస్ కమీషన్ నిర్వహించిన పరిక్షలకు 4 లక్షల మంది పరిక్షలు వ్రాయగా సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కు 27 వేల మందిని ఎంపిక చేశారు. కోర్టు కేసుల సాకుతో ఫైనల్ లిస్టు పెట్టకుండా జాప్యం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిరుద్యోగుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఫైనల్ సెలక్షన్ జాబితా ఫలితాలు ప్రకటించి, నియామకపు పత్రాలు అందజేయాలని కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా అమలు చేశాం

- 295 హామీలను అమలు చేశాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా అమలు చేశామని అన్నారు. చెప్పిన దానికంటే ఎక్కువే చేశామని వివరించారు. రైతులకు రూ.1.5 లక్షలు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనని చెప్పారు. ఈ మేరకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో శుక్రవారం ఆయన మాట్లాడారు. “గడిచిన నాలుగున్నరేళ్లలో 295 హామీలను అమలు చేశాం. మేనిఫెస్టోలో ఇవ్వని హామీలు కూడా అమలు చేశాం. రైతుల రుణాలను మాఫీ చేశాం. డ్వాక్రా సంఘాలకు నిధులిచ్చాం. ప్రజల వైద్య ఖర్చులు కనిష్ఠ స్థాయికి తీసుకొచ్చాం. బీసీలకు సబ్‌ప్లాన్ తెచ్చాం. కావులకు రిజర్వేషన్లు కల్పించాం. అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం.



అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాం. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.5వేల కోట్లు కేటాయించాం. వద్దులు, వితంతువులను పూర్తిగా ఆదుకుంటున్నాం. ఆటోలపై జీవితకాలపు పన్ను, ట్రాక్టర్లపై త్రైమాసిక పన్ను మినహాయించాం. గోదావరి జలాలను కష్ణా ఆయకట్టుకు మళ్లించాం. ఏలేరు ఆయకట్టుకు నీటి సమస్య లేకుండా చేశాం. రైతులకు 12వేల ట్రాక్టర్లు రాయితీపై అందించాం. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇంటికి 2 ఎల్‌ఈడీ బల్బులు అందించాం. వారికి 100 యూనిట్ల లోపు వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రభుత్వ, ఆర్టీసీ ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం. అగ్రవర్ణాల్లో పేదలకు రిజర్వేషన్లలో 5 శాతం కావులకు కేటాయించాం. నేను తొలిసారి సీఎం అయినప్పుడు విజన్ 2020 తీసుకొస్తే కొందరు హేళన చేశారు. కానీ, తద్వారానే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది. 2029 నాటికి ఏపీ లక్ష కోట్ల జీడీపీకి చేరాలన్నదే నా లక్ష్యం” అని చంద్రబాబు వివరించారు.

## చిరు వ్యాపారులను వేధించడం సరికాదు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ బ్యాన్ అవసరమేనని కాని చిన్న వ్యాపారులను టార్గెట్ చేయడం సరికాదని జీహెచ్‌ఎంసీ అధికారులకు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు. ప్రభుత్వానికి, అధికారులకు చిత్త శుద్ధి ఉంటే ప్లాస్టిక్ ఉత్పత్తిని, పంపిణీ దారులను నియంత్రించాలన్నారు. శుక్ర వారం బేగంబజార్‌లో 50 మైక్రాన్‌ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను అమ్ము తున్న షాపులపై జీహెచ్‌ఎంసీ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడిచేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న ఐదు షాపులను అధికారులు సీజ్ చేశారు. షాపులపై అధికారుల దాడులను నిరసిస్తూ వ్యాపారస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనలు చేపట్టారు. బేగంబజార్ పరిసర ప్రాంతాల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం తెలుసుకున్న రాజాసింగ్ షాపులపై దాడులు చేస్తున్న అధికారులను అడ్డుకున్నారు. షాప్ యజమానులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. మరోసారి ఇలాంటి దాడులను చేయవద్దని అధికారులను కోరారు. రాజాసింగ్ ఎంట్రీతో అధికార బృందాలు వెనుదిరిగాయి.

## ఫార్మింగ్టన్ వర్సిటీ విషయంలో చర్యలు తీసుకోవాలి

**ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్**



అమరావతి,సూర్యబ్యూరో: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు, క్రైస్తవ మత ప్రచారకుడు కేఏ పాల్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వార్నింగ్ ఇచ్చారు. అగ్రరాజ్యంలో ఫార్మింగ్టన్ అనే నకిలీ విశ్వవిద్యాలయం కేసులో అరెస్ట్ అయిన భారతీయ విద్యార్థులను విడుదల చేసేలా కొన్ని గంటల్లోగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తాను చర్యలు ప్రారంభించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అది ట్రంప్ కు ఎంతమాత్రం రుచించబోదని స్పష్టం చేశారు.కాగా, ఈ సందర్భంగా తన పక్కనే కూర్చున్న ఓ వ్యక్తి ఫోన్ మోగడంతో పాల్ సహనం కోల్పోయారు. ఆపండి అది అంటూ చేతితో గట్టిగా తట్టారు. అనంతరం తాను అమెరికా అధ్యక్షుడిని ఉద్దేశించి ఇప్పుడు మాట్లాడుతున్నానని తెలిపారు. మీడియా ప్రతినిధులు అందరూ ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసి రావాలని చెప్పారు. అలాగే తాను ఒకటి మాట్లాడితే, కొంతమంది స్టుపిడ్, ఈడియట్ మీడియా వాళ్లు రకరకాల హెడ్డింగులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై హైదరాబాద్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశానన్నారు.

## అగ్రిగోల్డ్‌పై చంద్రబాబు చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారు

**ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నాలక్ష్మీనారాయణ**



అమరావతి,సూర్యబ్యూరో: రూ.10 వేల లోపు డిపాజిట్లు ఉన్న అగ్రిగోల్డ్ బాధితులందరికీ ఏపీ ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ స్పందించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ వ్యవహారంపై యూ టర్న్ సీఎం చంద్రబాబు మరోసారి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని విమర్శించారు. అగ్రిగోల్డ్ ఆస్తులను పచ్చ నాయకులు పూర్తిగా లాగేసుకున్నారన్నారు. బాధితుల పక్షాన పోరాడుతూ, వారికి న్యాయం చేయాలని ఏపీ వ్యాప్తంగా బీజేపీ ధర్నాలతో నిలదీస్తే, రూ.250 కోట్లు మాత్రమే ఇచ్చి యూ–టర్న్ బాబు మరోసారి మోసం చేశారని ఆరోపించారు.

## యాత్ర బాబుకు చూపించాలి : వెల్లంపల్లి శ్రీనివాస్

విజయవాడ, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం ఆధారంగా తెరకెక్కిన యాత్ర సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. సినిమా చాలా బాగుందని, వైఎస్సార్ పాటించిన విలువలు, విదేయతలను తెరపై ఆవిష్కరించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకోవడం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు చక్కగా చూపించారని చెప్పారు. యువరాజ్ థియేటర్‌లో సినిమా చూసిన అనంతరం మాల్లాది విష్ణుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

## అత్యాధునిక హంగులతో ఏపీఐఐసీ భవనం

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి): ఏపీఐఐసీ రెండవ టవర్‌కు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. తదనంతరం ఏపీఐఐసీ మొదటి టవర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. శుక్రవారం మంగళగిరి ఆటోనగర్‌లోని రూ. 110 కోట్లతో నిర్మించిన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ భవనానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీఐఐసీ టవర్2 నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొదటి టవర్ ప్రారంభోత్సవం తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులతో మాట్లాడుతూ అనతికాలంలోనే ఏపీఐఐసీ టవర్1 ను అందుబాటుల్లోకి తీసుకురావం మంచి పరిణామమని అందుకు కృషి చేసిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. ఏపీఐఐసీ టవర్2 శంకుస్థాపన, టవర్1 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, ప్రభుత్వ విప్ పల్లె రఘునాథరెడ్డి, ఏపీఐసీఈ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పి.కృష్ణయ్య, ఏపీరెరా సభ్యులు చందు సాంబశివరావు, పరిశ్రమలశాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోగ్యరాజ్, ఏపీఐసీసీ విసీ మరియు ఎండీ బాబూ ఎ, కమీషనర్ సిదార్థ జైన్, గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కోసం న్యాయవాది ఆత్మహత్యాయత్నం

కర్నూలు,సూర్యబ్యూరో: కేంద్రం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఓ న్యాయవాది ఆత్మహత్యాయత్నం చేశారు. న్యాయవాది గా విధులు నిర్వహిస్తున్న అనిల్ పురుగులమందు తాగిన ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నంద్యాల కోర్టు ఆవరణలో ఈ ఘటన జరిగింది. అక్కడున్నవారు అనిల్‌ను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్యాయత్నం చేశారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కంటూ లాయర్ నుదుటిపై రాసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## శాసన సభ, న్యాయశాఖ కార్యదర్శులకు

# బెయిలబుల్ వారెంట్ జారీ

- ఎమ్మెల్యేలు వెంకట్‌రెడ్డి, సంపత్ సస్పెన్షన్ ఎత్తివేయలేదు
- కోర్టు ధిక్కరణ కేసుపై ఆగ్రహం
- రూ.10వేల పూచీకత్తు చెల్లించాలి
- ఈనెల 15న వ్యక్తిగతంగా హాజరుకావాలి హైకోర్టు ఆదేశం




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ సస్పెన్షన్ ఎత్తివేత కేసులో శాసనసభ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శులకు తెలంగాణ హైకోర్టు బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. కోర్టు తీర్పును అమలు పరచకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. కోర్టుకు హాజరు కావాలని శాసన సభ కార్యదర్శి నరసింహాచార్యులు, న్యాయ శాఖ కార్యదర్శి నిరంజన్ రావులను ఆదేశించింది.

అసెంబ్లీ సమావేశంలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్ పట్ల అనుచితంగా వ్యవహరించారని, ఆయనపై దాడి చేశారన్న కారణంతో కోమటిరెడ్డి, సంపత్‌పై బహిష్కరణ వేటు వేసిన సంగతి తెలిసిందే. తాము ఏ తప్పు చేయలేదని, దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని వారు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సస్పెన్షన్ చెల్లదని తీర్పు వెలువరించింది. అయితే, ఆ తీర్పును అమలు చేయకపోవడం, గతంలో కోర్టుకు హాజరుకావాలని చెప్పినా ఇద్దరు కార్యదర్శులు హాజరు కాకపోవడంపై కోర్టు తీవ్రంగా పరిగణించింది. కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి, సంపత్ సైతం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం శాసన సభ, న్యాయ శాఖ కార్యదర్శులకు వారెంట్ జారీ చేసింది. కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.అలాగే రూ.10వేల పూచీకత్తు చెల్లించాలని పేర్కొంది. ఈనెల 15న వ్యక్తిగ తంగా హాజరుకావాలంటూ హైకోర్టు ఆదేశించింది. జంధ్యాల రవిశంకర్,అడ్వకేట్ కోమటిరెడ్డి, సంపత్‌ల ఎమ్మెల్యేల సభ్యత్వరద్దును పునరుద్ధరించాలని కోర్ట్ ఇచ్చిన తీర్పు అమలు చేయలేదని అడ్వకేట్ జంధాల రవిశంకర్ తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శి , లా కార్యదర్శులు కోర్ట్ ధిక్కారానికి పాల్పడ్డారు. కోర్ట్ ధిక్కరణ కేసు కింద అసెంబ్లీ కార్యదర్శి,లా కార్యదర్శి లను బెయిలబుల్ వారెంట్ జారిఅయిందన్నారు. పదివేల పూచీకత్తు తో కూడిన బెయిలబుల్ వారెంట్ ఇచ్చారు. అసెంబ్లీ కార్యదర్శి,లా కార్యదర్శి లను కోర్టులో హాజరు పరచాలని పోలీస్ కమీషనర్ ను ఆదేశించారని తెలిపారు. దేశచరిత్రలో ఇదో పెద్ద చారిత్రాత్మక తీర్పు అని రవిశంకర్ తెలిపారు.

# హామీలు అమలు చేయని ప్రధాని

**పీసీసీ అధికార ప్రతినిధి సతీష్ మాదిగ**



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: బ్లాక్ మనీని పేదల అకౌంట్స్ లో వేస్తానని నిరుద్యోగ సమస్య తీరుస్తానన్న మోడీ హామీ గాలికొదిలేశాడని పీసీసీ అధికార ప్రతినిధి సతీష్ మాదిగ ఆరోపించారు. నేడిక్కడ గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ పెద్దనోట్ల రద్దుతో దేశంలో పేదలను రోడ్లపై నిలబెట్టారని విమర్శించారు. దేశంలో దళితులపై .. మహిళపై దాడులు పెరిగాయని ఆరోపించారు. దేశంలో గోవులకు ఉండే రక్షణ మన మాతృమూర్తులకు లేదన్నారు. ప్రధాని మోడీ మత, కుల ఘర్షణలకు ప్రోత్సహిస్తున్నాడన్నారు. రాఫెల్ స్కామ్ పై రాహుల్ ప్రశ్నలకు మోడీ మొహం చాటేస్తున్నాడని ఎద్దేవా చేశారు. బడా బాబుల కోసమే మోడీ పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. మహాకూటమి తో మోడీ వెన్నులో వణుకు పుట్టిస్తుందని, తెలంగాణ ఉద్యమం చేశాడని ప్రజలు కేసీఆర్ ను రెండుసార్లు సీఎం చేసి రుణం తీర్చుకున్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకునేందుకు రాష్ట్ర ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ కు మద్దతు పలకాలని కోరారు. రాహుల్ ను ప్రధానిని చేసేందుకు ఈనెల 15 న గాంధీభవన్ నుంచి శక్తి యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. యాత్ర ఈనెల 28న మైసిగండి మైసమ్మ దగ్గర ముగింస్తామన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ స్థానికులకు ఇవ్వాలని, ప్రజలు అదే కోరుకుంటున్నారన్నారు. టిఆర్ఎస్ లోకల్ వ్యక్తికి టికెట్ ఇస్తే .. కాంగ్రెస్ నాన్ లోకల్ కు టికెట్ ఇస్తే నష్టపోతోందని తెలిపారు. స్థానికుడనైన నేను నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ అడుగుతున్నా.. అధిష్టానం అవకాశం ఇస్తే గెలిచివస్తానని సతీశ్ తెలిపారు.

పొంగులేటి సుధాకర్ రెడ్డి. ఎమ్మెల్సీ : ఖమ్మం జిల్లాలో అందరిని కలుపుకుని పోవాల్సిందేనని ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. డీసీసీ నియామకంలో ఖమ్మంలో ఒకే నాయకుడి అనుచరులకు కట్టబెట్టారని పెదవి విరిచారు. డీసీసీ నియామకంలో సమతుల్యం లోపించిందని తెలిపారు. ఎమ్మెల్యే టికెట్లు, డీసీసీ లు మాకే అనే భావం సరికాదన్నారు. ఇంకా బాగా కసరత్తు చేయాల్సి ఉండేదని అధిష్టానవర్గాన్ని కోరారు. ప్రతీ సారి... మేము ఏది చేసినా నడుస్తుంది అనుకుంటే కష్టమని, మేము డిసైడ్ చేసే స్థితిలో ఉన్నామన్నారు.. మావాళ్లకే పదవులు అనేలా చేయటం సరికాదన్నారు.

## ఇక బోల్డ్‌గా ‘కారుగుర్తు’ కేసీఆర్ ఫిర్యాదుపై స్పందించిన ఈసీ



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ సీఎం కేసీఆర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) స్పందించింది. కారు గుర్తును పోలిన సింబల్స్ వల్ల చాలా నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ అభ్యర్థులకు నష్టం వాటిల్లిందని ఈసీకి కేసీఆర్ ఫిర్యాదు చేసిన విషయం తెలి సిందే. దీనిపై స్పందించిన ఈసీ కారు గుర్తు బోల్డ్(గుర్తు రంగు కనిపించేలా మార్పు) చేయడంపై టీఆర్ఎస్ సూచనలను కోరింది. ఈ మేరకు మార్పు చేసిన కారు గుర్తు సింబల్‌ను ఎంపీ వినోద్ కుమార్ ఎన్నికల సంఘానికి సమర్పించారు. అనంతరం మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడారు.

**ఓటర్ల గందరగోళానికి గురయ్యారు వినోద్ :** ఎన్నికల బ్యాలెట్‌లో కారు రంగు సరిగా లేకపోవడంతో వృద్ధులు, కంటి సమస్య ఉన్నవారు తమ పార్టీ గుర్తును పోల్చుకోవడంలో ఇబ్బందులు పడ్డారని వినోద్ వివరించారు. మరో పార్టీకి సంబంధించిన ట్రక్కు గుర్తు, కారు గుర్తును పోలి ఉండటం వల్ల చాలా నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ అభ్యర్థులుఓటమిపాలయ్యారని పేర్కొన్నారు. గుర్తు మాత్రమే కాకుండా పేర్లు కూడా ఒకేలా ఉండేలా ఆ పార్టీ ఓటర్లను గందర గోళానికి గురిచేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జరగకుండా కేసీఆర్ గతంలో ఎన్నికల సంఘాన్ని కోరారని గుర్తు చేశారు.

HIL TOGETHER, WE BUILD. CK BIRLA GROUP

**HIL లిమిటెడ్**

CIN: L74999TG1955PLC000656
రిజిస్టర్డ్ ఆఫీస్: ఆఫీస్ నెం. 1 & 2, L7 ఫ్లోర్, SLN టెర్మినస్, సర్వే నెం. 133, బొటానికల్ గార్డెన్స్ దగ్గర, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ
ఫోన్: 040-30999000, వెబ్‌సైట్ : www.hil.in

**ప్రకటన**

2013 కంపెనీల చట్టం సెక్షన్ 91, 2015, సెబి (ఆబ్లిగేషన్, వెల్లడి అవసరాల) రెగ్యులేషన్ 42 ప్రకారం, 2018-19 ఆర్థిక సంవత్సరానికి, ఒక్కొక్కటి రూ. 10 ఈక్విటీ వాటాలపై రూ. 12.50/- (125%) మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. 2018-19 సంవత్సరానికిగాను భౌతికంగాను, డిమాట్ చేసిన (ఎలక్ట్రానిక్) రూపంలోను కలిగి ఉన్న వాటాలకు సంబంధించిన మధ్యంతర డివిడెండ్ స్వీకరణకు అర్హులైన వాటాదారుల నిర్ధారణ నిమిత్తం 2019 ఫిబ్రవరి 20ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది.

పైన పేర్కొన్న మధ్యంతర డివిడెండ్ 2019 ఫిబ్రవరి 22 నుండి చెల్లించబడుతుంది.

స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు పంపిన, సమాచారం కంపెనీయొక్క వెబ్‌సైట్ www.hil.in/investorsలో మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్‌పై లభిస్తుంది.

HIL లిమిటెడ్ కొరకు
జి. మణికందన్
(కంపెనీ సెక్రటరీ & ఫైనాన్షియల్ కంట్రోలర్)

స్థలం: హైదరాబాద్
తేది: 08.02.2019

## భారత రత్న అవార్డులపై అసదుద్దీన్ ఫైర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎంఐఎం పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తాజాగా మరోమారు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గతంలో మతం ఆధారంగా వ్యాఖ్యలు చేసిన ఓవైసీ తాజాగా దేశంలోనే అత్యున్నత పురస్కారమైన భారతరత్న గురించి ఆయన ఆశ్చర్యకరమైన రీతిలో స్పందించారు. సాక్షాత్తు పార్లమెంటు వేదికగా ఆయన భారతరత్నపై కలకలం రేకెత్తించే కామెంట్లు చేశారు. భారత రత్న ప్రతిభ ఆధారంగా ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటి వరకు ఎంతమంది దళితులు ఆదివాసీలు ముస్లింలు పేదలు అగ్రవర్ణాలైన బ్రాహ్మణులకు భారతరత్న అవార్డులు ఇచ్చారని ఓవైసీ ప్రశ్నించారు. భారతరత్న అవార్డు విషయంలో కేంద్రం తీరును గమనించాలని ఆయన కోరారు. పండిట్ దీన్దయాల్ ఉపాధ్యాయకు అవార్డు ఇవ్వడం వెనుక కారణాలు ఆలోచించాలని ఆయన కోరారు. అత్యున్నత పౌర అవార్డు ప్రతిభ ఆధారంగా ఇవ్వాలని ఆయన సూచించారు. కాగా గత నెలలో సైతం ఓవైసీ ఇదే వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలోని కల్యాణ్ నగరంలో వంచిత్ బహుజన్ సభలో ఒవైసీ మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్‌కు గతంలో బలవంతంగా ఇచ్చారు కానీ హృదయపూర్వకంగా ఇవ్వలేదని ఒవైసీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాజాగా మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రముఖ గాయకుడు భూపేన్ హజారికా సామాజికవేత్త నానాజీ దేశ్‌ముఖ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చిన అనంతరం ఆయనీ వ్యాఖ్యలు చేశారు.

CK BIRLA GROUP HIL TOGETHER, WE BUILD.

**Asia's Most Trusted Building Materials Company**

CIN: L74999TG1955PLC000656

**2018 డిసెంబర్ 31 నాటికి అంతమైన త్రైమాసికానికి మరియు తొమ్మిది నెలల కాలానికి స్టాండలోన్ ఆర్థిక ఫలితాల ప్రకటన**

(ఒక్క షేర్ డేటా మినహాయించి అన్ని ఐఎన్ఆర్ మొత్తాలు రూ॥ లక్షల్లో)

| క్ర. సం | వివరములు | త్రైమాసికం ముగిసే నాటికి | | | తొమ్మిది నెలలు ముగిసే నాటికి | | సంవత్సరాంతానికి |
|---|---|---|---|---|---|---|---|
| | | 31.12.2018 | 30.09.2018 | 31.12.2017 | 31.12.2018 | 31.12.2017 | 31.03.2018 |
| | | ఆడిట్ కాని | ఆడిట్ కాని | ఆడిట్ కాని | ఆడిట్ కాని | ఆడిట్ కాని | ఆడిట్ అయిన |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 32627 | 30733 | 28198 | 112982 | 98990 | 132505 |
| 2 | కాల వ్యవధి కొరకు నికర లాభం (పన్నుకు ముందు, మినహాయింపు ఐటంలు) | 1348 | 4239 | 1949 | 13373 | 8993 | 11991 |
| 3 | పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపు ఐటంల తర్వాత) | 1348 | 4239 | 1949 | 13373 | 8993 | 11991 |
| 4 | పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపు ఐటంల తరువాత) | 701 | 2685 | 1428 | 8590 | 6058 | 8075 |
| 5 | కాలవ్యవధి కొరకు మొత్తం విస్తృత ఆదాయం (కాలవ్యవధి (పన్ను తరువాత) కొరకు లాభం కలిపి మరియు ఇతర విస్తృత ఆదాయం (పన్ను తరువాత) | 701 | 2678 | 1429 | 8583 | 5993 | 8018 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 750 | 750 | 749 | 750 | 749 | 749 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) గత సంవత్సరపు ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | - | - | - | - | - | 55864 |
| 8 | ఒక్కొక్క షేర్‌పై ఆదాయం (వార్షిక మదింపు చెయ్యలేదు) ఒక్కొక్కటి రూ. 10/- ముఖ విలువ కలిగినది) | | | | | | |
| | బేసిక్ (INR) | 9.38 | 35.96 | 19.14 | 115.04 | 81.18 | 108.21 |
| | డైల్యూటెడ్ (INR) | 9.35 | 35.85 | 19.09 | 114.67 | 81.04 | 108.01 |

సూచికలు:

1 పై వివరాలు సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో ఫైల్ చెయ్యబడి 31 మార్చి 2018తో ముగిసే త్రైమాసికం మరియు సం॥ కొరకు ఆర్థిక ఫలితాల వివరమైన ఫార్మాట్

2 సూచనలతో పాటుగా పై సదరు ఫలితాల పూర్తి ఫార్మాట్ www.nseindia.com మరియు www.bseindia.com ల వద్ద నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్లపై మరియు http://hil.in/investors/financials/ వద్ద కంపెనీ వెబ్‌సైట్‌పై లభిస్తుంది.

3 31 మార్చితో ముగియు త్రైమాసికం మరియు సం॥ కొరకు ఎగువ ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడ్డాయి మరియు 26 ఏప్రిల్ 2018న జరిగిన కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి.

4 22 ఫిబ్రవరి 2018న ముగిసిన ఆర్థిక సం॥ కొరకు 08 ఫిబ్రవరి 2019న ఒక్కొక్కటి ఐఎన్ఆర్ 10/- యొక్క ఈక్విటీ షేర్లపై ప్రతిషేరుకు ఐఎన్ఆర్ 12.50 (125%) యొక్క అంతిమ డివిడెండ్‌ను కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సిఫారసు చెయ్యడం జరిగింది.

5 జర్మన్‌లోని పరడోర్ హోర్డింగ్‌సస జిఎంబిహెచ్ (“పరడోర్”) కొనుగోలుకు నిధులు సమకూర్చడానికి కంపెనీ పూర్తి సొంత అనుబంధ సంస్థ హెచ్ఐఎల్ ఇంటర్నేషనల్ జిఎంబిహెచ్)(“హెచ్ఐఎల్ జిఎంబిహెచ్”) జర్మనీలో భారతీయ రూ.2734 లక్షలు ఈక్విటీని, భారతీయ రూ. 15973లక్షల వాటాదారు రుణాన్ని అందజేసింది. పరడోర్‌లో 100% వాటాల కొనుగోలును హెచ్ఐఎల్‌జిఎంబిహెచ్ 2018 ఆగస్టు 27న పూర్తి చేసింది.

6 2018 డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికానికి తొమ్మిది నెలల కాలానికి స్టాండ్‌లోన్ ప్రాతిపదికపై త్రైమాసిక ఆర్థిక ఫలితాల సమర్పణ కోసం కంపెనీ 2018 సెప్టెంబర్ 7న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం ఇచ్చింది. తనుగుణంగా పైన పేర్కొన్న కంపెనీ ఆర్థిక ఫలితాలను స్టాండ్‌లోన్ ప్రాతిపదికపై అందజేయడమైనది. అనుబంధ సంస్థల ఆర్థిక ఫలితాలు వాటిలో చేర్చబడలేదు

స్థలం: న్యూఢిల్లీ
తేది: 08 ఫిబ్రవరి, 2019

బోర్డు ఉత్తర్వు మేరకు
ధీరూప్ రాయ్ చౌదరి
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఓ
DIN: 07707322

రిజిస్టర్డ్ ఆఫీస్ : ఎల్7 అంతస్తు, ఎస్ఎల్ఎన్ టెర్మినస్, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500032, (తెలంగాణ)

CHARMINAR Most Trusted Roofing Solution | CHARMINAR Fortune | BIRLA AEROCON BUILDING SOLUTIONS | HYSIL Calcium Silicate Insulation | PARADOR